ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 14.04.2026 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్రమోదీ డెహ్రాడూన్‌లో ఈరోజు ఢిల్లీ-డెహ్రాడూన్ ఎకనామిక్ కారిడార్‌ను, అలాగే తెహ్రీలో వెయ్యి మెగావాట్ల సామర్థ్యం కలిగిన 'వేరియబుల్ స్పీడ్ పంప్డ్ స్టోరేజ్ ప్లాంట్'ను ప్రారంభిస్తారు.
2. విధాన రూపకల్పన, నిర్ణయాధికారాల్లో మహిళలు భాగస్వాములైతే, 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యానికి ప్రయాణం సుగమమవుతుందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు.
3. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 135 జయంతి సందర్భంగా దేశ ప్రజలు ఆయనకు ఘనంగా నివాళులర్పిస్తోంది.
4. ఐపీఎల్ క్రికెట్‌లో భాగంగా ఈ సాయంత్రం చెన్నైలో జరిగే మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్, కోల్‌కతా నైట్ రైడర్స్ తో తలపడుతుంది.

**PM - DELHI - DEHRADUN ECONOMIC CORRIDOR**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో పర్యటిస్తారు. ఈ పర్యటనలో భాగంగా ప్రధానమంత్రి ఉత్తర్ ప్రదేశ్ లోని సహరణ్ పూర్ నిర్వహించే రోడ్ షో పాల్గొంటారు. అనంతరం డెహ్రాడూన్‌లో ఢిల్లీ-డెహ్రాడూన్ ఎకనామిక్ కారిడార్‌ను, తెహ్రీలో వెయ్యి మెగావాట్ల సామర్థ్యం కలిగిన 'వేరియబుల్ స్పీడ్ పంప్డ్ స్టోరేజ్ ప్లాంట్'ను కూడా మోదీ ప్రారంభిస్తారు. ఈ ఎకనామిక్ కారిడార్ ప్రధాన పర్యాటక ఆర్థిక కేంద్రాల మధ్య అనుసంధానాన్ని పెంచడం ద్వారా ప్రాంతీయ ఆర్థిక వృద్ధిని బలోపేతం చేయడమే కాకుండా, వాణిజ్యం,

అభివృద్ధికి కొత్త మార్గాలను సుగమం చేయడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఈ కారిడార్ అందుబాటులోకి రావడంతో ప్రస్తుతం ఢిల్లీ, డెహ్రాడూన్ మధ్య ఉన్న ఆరు గంటల ప్రయాణ సమయం కేవలం రెండున్నర గంటలకు తగ్గుతుంది. వేగవంతమైన, అంతరాయం లేని ప్రయాణం కోసం ఈ ప్రాజెక్టులో భాగంగా 10 ఇంటర్‌ఛేంజ్‌లు, మూడు రైల్వే ఓవర్ బ్రిడ్జిలు, నాలుగు ప్రధాన వంతెనలు 12 చోట్ల ప్రయాణికుల సౌకర్యాలను ఏర్పాటు చేశారు. వన్యప్రాణులు స్వేచ్ఛగా కదలాడే విధంగా ఆసియాలోనే అతి పొడవైన 12 కిలో మీటర్ల ఎలివేటెడ్ వన్యప్రాణి కారిడార్‌ను నిర్మించారు.

NSD

**PM-NARI SHAKTI SAMMELAN:**

భారత నారీశక్తి తమ కష్టార్జితం, ధైర్యం, ఆత్మవిశ్వాసంతో కొత్త శిఖరాలను అధిరోహించిందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ కొనియాడారు. అవకాశాలను విస్తరించడం ద్వారా మహిళా సాధికారత కోసం ప్రతి ఒక్కరూ ఏకం కావాలని మోదీ పిలుపునిచ్చారు. నిన్న న్యూఢిల్లీలో జరిగిన 'నారీ శక్తి వందన్ సమ్మేళనం'లో ప్రసంగించిన మోదీ, ఇది 21వ శతాబ్దపు అతిపెద్ద నిర్ణయాలలో ఒకటని, ఈ నిర్ణయం మహిళా సాధికారతకు అంకితమని పేర్కొన్నారు.

**బైట్ ... నరేంద్రమోదీ**

NSD

## REV PM-WOMEN RESERVATION

విధాన రూపకల్పన, నిర్ణయాధికారాల్లో మహిళలు భాగస్వాములైతే, 2047 నాటికి 'వికసిత్ భారత్' లక్ష్యానికి ప్రయాణం సుగమమవుతుందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. మరో రెండు రోజుల్లో 'నారీ శక్తి వందన్ అధినియం'కు సంబంధించిన కీలక రాజ్యాంగ సవరణపై చర్చించేందుకు పార్లమెంట్ సమావేశం అవుతుందని మోదీ పేర్కొన్నారు. ఈ చట్టం సభలో ఆమోదం పొందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. వికసిత భారత్ నిర్మాణంలో తమ వంతు సహకారాన్ని అందించేందుకు అవకాశం లభించడం పట్ల దేశ వ్యాప్తంగా మహిళలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. 2029 లోక్‌సభ ఎన్నికలు, వివిధ అసెంబ్లీ ఎన్నికలు మహిళా రిజర్వేషన్లతో పూర్తిస్థాయిలో జరిగితే, దేశ ప్రజాస్వామ్యం మరింత పటిష్టంగా, శక్తివంతంగా

మారుతుందని ప్రధానమంత్రి అన్నారు. ఈ చట్టాన్ని ఆమోదించడంలో ఇంకా ఆలస్యం జరిగితే అది దేశ మహిళలకు చేసే ఘోర అన్యాయమని, దురదృష్టకరమని మోదీ చెప్పారు. గ్రామస్థాయిలో పెద్ద సంఖ్యలో స్వయం సహాయక బృందాలు, 'లక్షలాధి మంది దీదీలు' స్వయం సమృద్ధిని ఎలా సాధించాలో, ఇతర మహిళలను ఎలా సాధికారం చేయాలో నిరూపిస్తున్నారని ప్రధానమంత్రి అన్నారు. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న ఈ అంశాన్ని అమలు చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని నరేంద్రమోదీ పునరుద్ఘాటించారు.

NSD

**AMBEDKAR JAYANTI-TRIBUTES**

అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని, గుజరాత్‌లోని గాంధీనగర్‌లో ఉన్న లోక్ భవన్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే పార్లమెంట్ ప్రాంగణంలోని 'ప్రేరణా స్థల్' వద్ద ఉప రాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే, కేంద్ర మంత్రులు, పార్లమెంట్ సభ్యులు కూడా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌కు నివాళులు అర్పించారు.

NSD

**PM-AMBEDKAR**

దేశ నిర్మాణానికి అంబేద్కర్ చేసిన కృషి స్ఫూర్తి దాయకమని మోదీ సామాజిక మాధ్యమ పోస్టులో పేర్కొన్నారు. న్యాయమైన, ప్రగతిశీల సమాజాన్ని నిర్మించాలనే అంబేద్కర్ ఆశయాలు, ఆదర్శాలు ప్రతి ఒక్కరికి స్ఫూర్తి నిస్తాయని ప్రధానమంత్రి అన్నారు.

NSD

**SHAH-AMBEDKAR**

సామాజిక న్యాయ పితామహుడు, భారత రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బాబా సాహెబ్ భీమ్ రావ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా నివాళులర్పించారు. రాజ్యాంగం ద్వారా సమాజంలోని ప్రతి వర్గానికి సమాన హక్కులు, అవకాశాలను కల్పిస్తూ దేశ ప్రజాస్వామ్యానికి అంబేద్కర్ బలమైన పునాది వేశారని అమిత్ షా సోషల్ మీడియా పోస్టులో పేర్కొన్నారు. దేశ సమగ్రత కోసం 370 అధికరణను అంబేద్కర్ తీవ్రంగా వ్యతిరేకించారని

అమిత్ షా గుర్తు చేసుకున్నారు. జాతి సేవ, ప్రజల సంక్షేమం అని సంకల్పం తీసుకుంటే ప్రతి అడ్డంకి కూడా చిన్నదే అనిఅంబేద్కర్ తమ జీవితం ద్వారా బోధించారని అమిత్ షా పేర్కొన్నారు.

NSD

**GUJRAT - PREZ VISIT DAY 2**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రెండు రోజుల గుజరాత్ పర్యటనలో భాగంగా ఈరోజు గాంధీనగర్ లోని లోక్ భవన్ లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన సామాజిక సామరస్యత మహోత్సంలో పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో గుజరాత్ గవర్నర్ ఆచార్య దేవ్ వ్రత్, ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ పాల్గొంటారు. అనంతరం రాష్ట్రపతి గాంధీనగర్ లోని రాష్ట్రీయ రక్షా విశ్వ విద్యాలయ 5వ స్నాతకోత్సవ కార్యక్రమానికి హాజరవుతారు. ఈ కార్యక్రమంలో సుమారు 593 మంది విద్యార్థులు డిగ్రీలు అందుకుంటారని మా విలేకరి తెలియజేస్తున్నారు.

NSD

**REV. PM- PUTHANDU**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు న్యూఢిల్లీలో ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ తో సమావేశమయ్యారు. తమిళనాడు నూతన సంవత్సరం పుతాండు, బైసాకీ సందర్భంగా మోదీ ఉప రాష్ట్రపతికి శుభాకాంక్షలు తెలియజేశారు. దేశ వ్యాప్తంగా ఒకే సమయంలో జరుగుతున్న ఈ నూతన సంవత్సర వేడుకలు, గొప్ప సాంస్కృతిక వైభవాన్, వైవిద్యాన్ని ప్రదర్శిస్తున్నాయని, ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ స్ఫూర్తినిస్తున్నాయని ఉప రాష్ట్రపతి అన్నారు. ఈ నూతన సంవత్సరం దేశ ప్రజల జీవితాల్లో మంచి ఆరోగ్యంతో, శ్రేయస్సు తీసుకురావాలని ఉప రాష్ట్రపతి, ప్రధానమంత్రి  ఆకాంక్షించారు.

NSD

**SUMMER CROPS**

దేశంలో వేసవి పంటల సాగు విస్తీర్ణం 64 లక్షల హెక్టార్లకు పైగా నమోదైందని కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. గత ఏడాదితో పోలిస్తే వేసవి పంటల సాగులో 0.77 లక్షల

హెక్టార్ల మేర గణనీయమైన వృద్ధి నమోదైందని మంత్రిత్వ శాఖ పేర్కొంది. 30 లక్షల హెక్టార్లకు పైగా విస్తీర్ణంలో వరి సాగు చేయగా, 11 లక్షల హెక్టార్లకు పైగా విస్తీర్ణంలో పప్పు ధాన్యాలను సాగు చేశారని తెలిపింది. 13 లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో శ్రీ అన్న ధాన్యాలను సాగు చేసినట్లు తెలిపింది ఇదిలా ఉండగా.. నూనె గింజల సాగు విస్తీర్ణం 8 లక్షల హెక్టార్లలకు పైగా నమోదైందని మంత్రిత్వ శాఖ తెలియజేసింది.

**NSD**

## PM's MERA BOOTH SABSE MAJBOOT

పశ్చిమ బెంగాల్ లో జరిగే ఎన్నికల నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఏప్రిల్ ఈ సాయంత్రం 4 గంటలకు 'నమో యాప్' ద్వారా "మేరా బూత్ సబ్సే మజ్బూత్" కార్యక్రమంలో భాగంగా ఆ రాష్ట్రానికి చెందిన బీజేపీ బూత్ కార్యకర్తలతో సంభాషిస్తారు.

NSD

## WB-CAMPAIGN

పశ్చిమ బెంగాల్ రాష్ట్రవ్యాప్తంగా తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు మమతా బెనర్జీ ఈరోజు పలు ఎన్నికల ప్రచార కార్యక్రమాల్లో పాల్గొంటారు. పార్టీ అభ్యర్థులకు మద్దతుగా పింగ్లా, సబాంగ్‌లలో బహిరంగ సభలను ఉద్దేశించి ఆమె ప్రసంగిస్తారు. అనంతరం తమ్లుక్‌లో నిర్వహించే ర్యాలీలో పాల్గొంటారు. మధ్యాహ్నం జగత్‌బల్లవ్‌పూర్ సభను ఉద్దేశించి ప్రసంగిస్తారు. మరోవైపు, బీజేపీ సీనియర్ నాయకుడు, కేంద్ర హోం మంత్రి అమిత్ షా కూడా ఈరోజు వివిధ ప్రచార కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఈ ఉదయం ఉత్తర దినాజ్‌పూర్‌లోని కలియాగంజ్‌లో రోడ్‌షో లో అమిత్ షా పాల్గొన్నారు. అనంతరం దక్షిణ దినాజ్‌పూర్ జిల్లాలోని గంగారాంపూర్‌లో బహిరంగ సభలో ప్రసంగిస్తారు.

NSD

### STARTUP INDIA

దేశంలోని స్టార్టప్ ఎకోసిస్టమ్‌లో మూలధనాన్ని పెంచేందుకు, ప్రభుత్వం పది వేల కోట్ల రూపాయల నిధితో 'స్టార్టప్ ఇండియా ఫండ్ ఆఫ్ ఫండ్స్ 2.0'ను నోటిపై చేసింది. ఈ పథకం కింద పెట్టుబడులు, డీప్ టెక్ స్టార్టప్‌లు, ప్రారంభ వృద్ధి దశతో సహా ప్రాధాన్యతా విభాగాలకు

మద్దతు ఇచ్చే ప్రత్యామ్నాయ పెట్టుబడి నిధులపై దృష్టి సారిస్తాయని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ తెలిపింది.

NSD

**IPL CRICKET**

ఐపీఎల్ క్రికెట్‌లో భాగంగా ఈ సాయంత్రం చెన్నైలో జరిగే మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్, కోల్‌కతా నైట్ రైడర్స్ తో తలపడుతుంది. ఈ మ్యాచ్ రాత్రి 7:30 గంటలకు ప్రారంభమవుతుంది. నిన్న హైదరాబాద్‌లో జరిగిన మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ 57 పరుగుల తేడాతో రాజస్థాన్ రాయల్స్ ను ఓడించింది. మొదట బ్యాటింగ్‌కు దిగిన సన్‌రైజర్స్ హైదరాబాద్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 216 పరుగులు చేసింది. అనంతరం లక్ష్య ఛేదనలో రాజస్థాన్ రాయల్స్ 159 పరుగులకు ఆలౌట్ అయింది.

NSD

**BHUVNESH DP-I 14-04-2026**

**PM - DELHI - DEHRADUN ECONOMIC CORRIDOR(EARLY)**

Prime Minister Narendra Modi holds a roadshow in Saharanpur, Uttar Pradesh, as he is en route to Dehradun. The Prime Minister will shortly inaugurate the Delhi-Dehradun Economic Corridor from Dehradun, along with the country's first Variable Speed Pumped Storage Plant of one thousand megawatt capacity in Tehri. The Delhi-Dehradun Economic Corridor will strengthen regional economic growth by enhancing connectivity between major tourism and economic centres and creating new opportunities for trade and development across the region.

The Delhi-Dehradun Economic Corridor passes through Delhi, Uttar Pradesh and Uttarakhand, and will reduce travel time between Delhi and Dehradun from more than six hours at present to about two and a half hours. The project includes construction of ten interchanges, three railway overbridges, four major bridges, and twelve roadside public facilities to ensure seamless high-speed connectivity. The corridor has been specially designed to significantly reduce human-wildlife conflict, and includes an approximately twelve-kilometre-long elevated wildlife corridor, one of the longest in Asia. During his one-day visit to Uttarakhand, the Prime Minister will also address a public meeting in Dehradun.

**NEELAM/CB/ANI/1151**

**BHUVNESH DP-I 14-04-2026**

**REV PM-WOMEN RESERVATION**

Prime Minister Narendra Modi has said that when women become active participants in policy-making and decision making, the journey towards a Viksit Bharat by 2047 is strengthened. In a letter to India's Nari Shakti, Mr Modi said that in the next two days, on the 16th April, **Parliament will reconvene to discuss an important constitutional amendment relating to the Nari Shakti Vandan Adhiniyam. He expressed hope that the legislation will be passed in the House.** He added that women from all over the nation are expressing their joy on getting a stronger opportunity to contribute towards building a Viksit Bharat.

The Prime Minister said that the country's democracy will become stronger and more vibrant if the 2029 Lok Sabha elections and various Assembly elections are held with women's reservation fully in place. Mr Modi stressed that any further delay in passing the legislation will be unfortunate and a gross injustice to the women of the country. He emphasized that when the voice of women becomes stronger in the country's legislatures, the voice of democracy itself becomes stronger. Mr Modi urged all to come together and ensure that women's representation in legislative bodies is introduced in letter and spirit at the earliest.

Prime Minister Modi said that at the grassroots, countless Self-Help Groups and Lakhpati Didis are showing how self-reliance can be achieved and how other women can be empowered. He added that Science and innovation, which are guiding the progress of humankind in the 21st century, have seen an increasing participation of women. He reiterated the government's commitment to implement what has been pending for decades.

**<><>DIPENDRA/PRIYA/1056**

**BHUVNESH::CR DP-I 14-04-2026**

**WB-CAMPAIGN**

Trinamool Congress chairperson Mamata Banerjee is scheduled to lead several election campaign programs across the state today. According to party sources, she will address a public meetings at Pingla and Sabang in support of party candidates. This will be followed by a rally in Tamluk and another at 1:00 PM in Jagatballavpur.

Simultaneously, BJP leader and Union Home Minister Amit Shah will also participate in various campaigns today. He is set to hold a roadshow in North Dinajpur's Kaliaganj at 11:30 AM. Later in the day, he will address public meetings in Gangarampur, South Dinajpur district followed by rallies in Manikchak and Gazole in Malda to bolster support for BJP candidates.

**KALYAN LAHA/ KOLKATA/ MAIL/ 1025**
**BHUVNESH DP-I 14-04-2026**
**AMBEDKAR JAYANTI-TRIBUTES**

President Droupadi Murmu paid floral tributes to the portrait of Babasaheb Dr B.R. Ambedkar on his birth anniversary at Lok Bhavan, Gandhinagar, Gujarat. Vice President C P Radhakrishnan, Prime Minister Narendra Modi, Lok Sabha Speaker Om Birla, Leader of Opposition in Rajya Sabha Mallikarjun Kharge, Union Ministers and Members of Parliament also paid tributes to Dr B R Ambedkar at Prerna Sthal in the parliament premises, on the occasion of Ambedkar Jayanti.

**PRIYA/0912HRS**

**SJ :: JAIRAJ MP-I 14.04.2026**
**PM's MERA BOOTH SABSE MAJBOOT**

Prime Minister Narendra Modi will interact with West Bengal's BJP Booth Karyakartas under "Mera Booth Sabse Majboot" via NaMo App on 14th April from 4PM.

**SANDIPON DASGUPTA/KOLKATA/MAIL/0755 HRS.**
**SJ MP-I 14-04-2026**
**PM-AMBEDKAR**

Prime Minister Narendra Modi paid tributes to Dr. Babasaheb Ambedkar on his birth anniversary. In a social media post, Mr Modi said that the efforts of Babasaheb Ambedkar towards nation building are deeply motivating. The Prime Minister noted that his life and work continue to inspire generations to build a just and progressive society. He further added that the personality and work of Dr. Babasaheb Ambedkar will continue to be a source of inspiration for nation building.

**PRIYA/0735HRS**

**SJ MP-I 14-04-2026**

**SHAH-AMBEDKAR**

Home Minister Amit Shah extended salutations to the pioneer of social justice, the architect of the Constitution, Babasahib Bhimrao Ambedkar, on his birth anniversary. In a social media post, Mr Shah said that Dr Ambedkar laid the strong foundation of India's democracy by giving a Constitution that grants equal rights and opportunities to every class. He noted that Dr Ambedkar staunchly opposed Article 370 for the sake of the country's integrity. Mr Shah further added that Babasahib gave the mantra to society to become educated and stay organized and taught everyone through his life that when the resolve is for national service and the welfare of the people, every obstacle becomes small.

**PRIYA/0710HRS**

**SJ :: JAIRAJ MP-I 14.04.2026**

**GUJRAT - PREZ VISIT DAY 2**

The President Draupadi Murmu who is on a two-day visit to Gujarat, will participate in the Samajik Samarasata Mahotsav at Lok Bhavan in Gandhinagar today to mark the birth anniversary of Dr. BR Ambedkar. Gujarat Governor Acharya Devvrat and Chief Minister Bhupendra Patel will be present on the occasion. Later, the President will attend the fifth convocation ceremony of the Rashtriya Raksha University in Gandhinagar. Our Correspondent reports that around 593 students will be awarded degrees during the ceremony.

**APARNA KHUNT/AHMEDABAD/MAIL/0550 HRS.**

**BHUVNESH DP-I 14.04.2026**

**REV. PM- PUTHANDU**

Prime Minister Narendra Modi today called on Vice President C P Radhakrishnan at Uprashtrapati Bhawan and conveyed greetings on the occasion of Puthandu, the Tamil New Year and Baisakhi. In a social media post, Mr Radhakrishnan said that they discussed how Tamil Puthandu showcases the wisdom of the ancestors and brings together tradition, family, spirituality, and a disciplined way of life. He noted that these New Year celebrations taking place across the country at the same time remind us of the cultural richness and diversity while highlighting the spirit of Ek Bharat Shreshtha Bharat. Both the Vice President and Prime Minister

wished the citizens a wonderful year ahead, filled with good health and happiness.

**<><><> VISHNU/1029 HRS**

The government has notified the Startup India Fund of Funds 2.0 with a corpus of ten thousand crore rupees to boost capital flow into the country's startup ecosystem. The Ministry of Commerce and Industry said that investments under scheme will focus on Alternative Investment Funds supporting priority segments including deep tech startups and early growth stage.